


# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

మంగళవారం | 25 | జూలై | 2023 | పేజీలు : 7


## తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన

# మహనీయులు రాజేశ్వరరావు

### మంత్రి హరీష్ రావు

హుజురాబాద్ రూరల్, జులై 24 (మనం న్యూస్): ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పౌరులు నష్టపోతున్న విషయాన్ని తన వ్యాసాలు, రచనల ద్వారా తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన గొప్ప వ్యక్తి ఒడితెల రాజేశ్వరరావు అని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. సోమవారం హుజూరాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన దివంగత మాజీ ఎంపి ఒడితెల రాజేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో హరీష్‌రావు మాట్లాడుతూ మానవతావాది ప్రేమ మానవత్వం కలిగిన  రాజేశ్వర్ రావు విగ్రహం ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. 2001 తరువాత తనకు రాజేశ్వర్‌రావు తో నాకు సాన్నిహిత్యం పెరిగిందని, రాజేశ్వర్ రావు బతికి ఉంటే ఇప్పుడు తెలంగాణ అభివృద్ధిని చూసి సంతోషపడేవారన్నారు. తెలంగాణ ఉద్యమంపై ఆయన రాసిన సాహిత్యాలు, వ్యాసాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి చాలా దోహదపడ్డాయన్నారు. గల్లీ నుండి ఢిల్లీ దాకా ఎదిగిన వ్యక్తి రాజేశ్వర్ రావు, ఊరి పేరునే ఇంటి పేరుగా మార్చుకున్న మహనీయుడన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీ లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి కృషి చేసిన వ్యక్తి అని అన్నారు. గ్రామ సర్పంచ్ నుండి సమితి ప్రెసిడెంట్, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, రాజ్యసభ సభ్యులుగా పనిచేసిన ఆయన తన మూలాలను మర్చిపోలేదని, పని కోసం తన వద్దకు వచ్చిన వారిని ప్రేమగా ఆప్యాయంగా పిలిచే మనసున్న మనిషి అన్నారు. ఒడితల కుటుంబం లోనే త్యాగాలు అనే డిఎన్ఏ ఉందని అనిపిస్తుందని ఆయన అన్నారు పెద్దదొరగా పేరుపొందిన రాజేశ్వరరావు సామాన్యులకు సైతం బంధువుగా ఉన్నాడని అన్నారు. దేశ రాజకీయాలను చక్రం తిప్పిన ఆయన తన ప్రాంతాన్ని మాత్రం మరచిపోలేదని దేవాలయాలు, మంచినీటి సౌకర్యంతో పాటు తదితర అభివృద్ధి పనులు నిర్వహించారని గుర్తుచేశారు. సాహిత్య, విద్య, రాజకీయ రంగాల్లో రాణించిన వ్యక్తి ఆయనని, ఆయన వ్యక్తిత్వం చాలా గొప్పదని అందుకే నక్సలైట్లు కూడా ఆ కాలంలో ఆయనను అభిమానించే వారన్నారు.



ఆ కుటుంబం నుండి రాజేశ్వరరావు తర్వాత కెప్టెన్ లక్ష్మీకాంతరావు, సతీష్‌బాబు, ప్రణవ్‌బాబులు ముందుకు వచ్చారన్నారు. మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ మంచి మనసు ప్రేమ ఆప్యాయత కలిగిన వ్యక్తి తన అన్నయ్య రాజేశ్వరరావు అని అన్నారు. రాజేశ్వరరావు ఒక వ్యక్తి కాదు ఒక వ్యవస్థ అని ఆయన ఒక రంగంలో కాకుండా అన్ని రంగాల్లో రాణించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో  రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, జెన్కో సిఎండి ప్రభాకర్ రావు, ఎమ్మెల్యేలు ఒడితల సతీష్ కుమార్, రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీలు పాడి కౌషిక్‌రెడ్డి. వాణీదేవి జెడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ, వరంగల్ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు నాయకులు వొడితల ప్రణవ్ బాబు, చైర్ పర్సన్ గందె రాధిక, ఎంపీపీ రాణి, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ సామాజిక కార్యకర్త వర్ధినేని రవీందర్రావు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## దళితబంధు లబ్ధిదారులకు పూర్తి సహకారం అందిస్తాం

### కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్

2 లో



## డబుల్ రూంలు కేటాయించాలని బిజెపి ధర్నా

జగిత్యాల, జులై 24 (మనం న్యూస్): అర్హులైన నిరుపేదలందరికీ తక్షణమే డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసిల్ చౌరస్తా ధర్నా చౌక్ లో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, పటాన్ చెరువు మాజీ శాసనసభ్యులు నందీశ్వర్ గౌడ్, జిల్లా బిజెపి అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోగ శ్రావణిలు హాజరయ్యారు.



## సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



చిగురుమామిడి, జులై 24 (మనం న్యూస్): షష్టి తిధిని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి శివారులోని శ్రీస్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో గల శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్లకు సోమవారం అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వార్లకు పంచామృత సహిత, అభిషేక పూజ కార్యక్రమాలను శ్రీ శ్రీ శ్రీ పూజ్య గురుజీ హూమేష్ స్వామీజీ చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి హోమ కార్యక్రమాన్ని నిర్వహించి, అన్నదాన వితరణ చేశారు.ఈ కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులై, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, భక్తులు, కొలుగూరి మోహన్ రెడ్డి,తేరాల అమర్,శివ,స్వామి,గణేష్,వేణు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు



కొత్తపల్లి, జులై 24 (మనం న్యూస్ ): రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కె.తారక రామారావు జన్మదిన వేడుకలను సోమవారం కొత్తపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చింతకుంటలో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి పిల్లి శ్రీలత మహేష్ హాజరై కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం శ్రీలత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతూ అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్న కల్వకుంట్ల తారక రామారావు కు ఆ భగవంతుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు పిట్టల కరుణా రవీందర్ జడ్పి కోఆప్షన్ సాబీర్ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాసారాపు శ్రీనివాస్ గౌడ్ సర్పంచులు జింక సంపత్ కడారి శాంత శ్రీనివాస్ ఎంపిటిసి సభ్యులు పట్టం శారద లక్ష్మీనారాయణ, దావ కమల మనోహర్, మండల కో-ఆప్షన్ సభ్యులు షరీఫ్, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రేణికుంట రాజు, జీకే యూత్ మండల అధ్యక్షుడు వల్లాల నాగరాజు ఉపాధ్యక్షుడు సుమన్ డైరెక్టర్ లక్ష్మారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు సతీష్, చాంద్ బాషా, సత్యం, గొర్రె రవి, చట్టు శ్రీనివాస్, నవీన్, మహేష్, సోమన్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు




కరీంనగర్, జులై 24 (మనం న్యూస్): బిఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తెలంగాణ చౌక్ లో మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరై భారీ కేక్ కట్ చేసి, స్వీట్లు, మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్యే కోడూరు సత్యనారాయణ గౌడ్ పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

# దళితబంధు లబ్దిదారులకు పూర్తి సహకారం అందిస్తాం

### కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్

జమ్మికుంట, జులై 24 (మనం న్యూస్): దళితబంధు ద్వారా లబ్దిపొంది యూనిట్లను ప్రారంభించిన లబ్దిదారులకు వ్యాపారాభివృద్ధికి అవసరమైన సహకారాన్నందించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. సోమవారం హుజురాబాద్ నియోజక వర్గ పరిధి లోని జమ్మికుంట మండల కేంద్రంలో దళితబంధు లబ్దిదారులు ప్రారంభించిన యూనిట్లను హుజురాబాద్ ఆర్డిఓ, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొర్రి సరిత మరో ముగ్గురు లబ్దిదారులతో కలిసి ప్రారంబించిన శివసాయి ట్రెడర్స్, బోగం రమేష్ యొక్క ఇండియా మ్యూజికల్ బ్యాండ్, వేణు అనే లబ్దిదారుని ప్లెక్సి ప్రింటర్ షాపు, రాచపల్లి స్వామి ప్రారంభించిన గ్లోబల్ స్వచ్ఛ్ అర్గానిక్ హెర్బల్ ఆండ్ న్యూట్రిస్యూటికల్ స్టోర్ లతో పాటు మరో లబ్దిదారుడు ప్రారంభించిన బ్యాటరీ మోటారు సైకిల్ షాపులను పరిశీలించారు. లబ్దిదారులు ప్రారంభించిన యూనిట్లు వాటి ద్వారా వచ్చే లభాలను గురించి వాకబు చేసిన కలెక్టర్ దళితబందు ద్వారా లబ్ది పోందిన ప్రతి ఒక్కరికి వారి వ్యాపారాభివృద్ధికి కావాలసిన సహాకారాన్ని అందిస్తానని తెలిపారు. లబ్దిదారులు ముడిసరుకు కొనుగోలు నేరుగా సంస్థ నుండి తీసుకోవడంలో, షాపుల నిర్వహణకు కావాలసిన అనుమతులను ఇప్పించడంలో పూర్తి సహాకారాలను అందిస్తానని తెలిపారు. రెండవ విడతగా లబించాల్సిన మొత్తాన్ని వెంటనే లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దళితబందు ద్వారా ప్రారంభించిన ప్రతి యూనిట్ విజయవంతమై నిన్నటి వరకు



కూలీలుగా ఒకరి వద్ద పనిచేసిన వారు ఇప్పడు ఉత్తమ వ్యాపారవేత్తలుగా ఎదుగుతున్నారని, జిల్లాలో నియమించిన క్లస్టర్ అధికారుల ద్వారా దళితబందు లబ్దిదారులను ఉత్తమ వ్యాపార వేత్తలుగా ఎదిగేలా వారికి కావాలసిన సహాయ సహకారాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డిఓ హరిసింగ్, ఈడి ఎస్సి కార్పోరేషన్ అధికారులు సురేష్, నాగార్జున, నెహ్రూయువకేంద్రం, యువజనాదికారి రాంబాబు, తహసీల్దార్ లు, యంపిడిఓలు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు



రాజన్న సిరిసిల్ల, జులై 25 (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివనగర్ శివాలయంలో పోచమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గాంధీ చౌక్ వద్ద కేక్ కట్ చేసి, ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాగి అంబలి అందజేశారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో పేషెంట్లకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం వివిధ వార్డులలో మంత్రి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు బైపాస్ రోడ్డులో మొక్కలు నాటారు. ఈ కార్యకమంలో రాష్ట్ర కార్యదర్శి చీటీ నర్సింగారావు, టీఎస్పీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, గ్రంథాలయ శాఖ అధ్యక్షులు ఆకునూరి శంకరయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గడ్డం నరసయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనుబంధ కమిటీల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రణాళిక లేని పనులతో..ప్రజాధనం వృధా

### నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి

కరీంనగర్, జులై 24 (మనం న్యూస్): ప్రణాళిక లేకుండా ఇష్టారాజ్యాంగ స్మార్ట్ సిటీ పనుల వల్ల కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా అవుతోందని, దీనికి నిదర్శనం ఎన్టీఆర్ ఆటో నగర్ రోడ్డు మురికి కాలువ పనులని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆటోనగర్ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆటో నగర్ వాసుల పరిస్థితి దుర్భరమని, వర్షం నీటికి మురికి కాలువ నీరు తోడై వర్క్ షాపులన్నీ జలమయం అయ్యాయన్నారు. పనులు బందు చేసుకొని ఇండ్లల్లో ఉండాల్సిన దుస్థితి నెలకొందన్నారు. మురికి కాలువను వదిలేసి దాని పక్కనే డంప్ యార్డ్ రోడ్డు అంతకంటే ఎత్తుగా వేయడం వల్ల మురికినీరు నిలిచి పోతున్నాయని నరేందర్ రెడ్డి అన్నారు.ట్రాన్స్ ఫార్మర్ నీళ్ల ల్లో మునిగి పోయి ప్రమాదకరంగా ఉందన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం మొత్తం భ్రష్టు పట్టిపోయిందని, కోట్ల రూపాయల ప్రజా ధనం దుర్వినియోగం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దన్న సింగ్,గడ్డం విలాస్ రెడ్డి,కుర్ర పోచయ్య,మెతుకు కాంతయ్య,షబానా మహమ్మద్,చంద్రయ్య గౌడ్,ఊరడి లత, ముల్కల కవిత,శారద,ముక్క భాస్కర్,సలిమోద్దిన్,నెల్లి



నరేష్,మామిడి సత్యనారాయణ రెడ్డి,షేక్ శేహెన్షా,మహమ్మద్ భారీ,గాదె శివరాం,కీర్తి కుమార్,ఇమామ్,హనీఫ్,సయ్యద్ ఖలీల్, ఇమామ్,ముల్కల యోన,అర్షద్,కమల్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు



హుజురాబాద్ రూరల్, జులై 24 (మనం న్యూస్)ః పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల సమక్షంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ టౌన్ ప్రెసిడెంట్ కొలిపాక శ్రీనివాస్, ఎంపిపి ఇరుమల్ల రాణి, పిఎసిఎస్ చైర్మన్ ఏడవల్లి కొండాల్ రెడ్డి, జడ్పిటిసి పడదాం బక్కారెడ్డి, కౌన్సిలర్లు కల్లపల్లి రమాదేవి మారపల్లి సుశీల కేశిరెడ్డి లావణ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు బిఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి రమేష్ పూర్ణచందర్ ,కిషన్ రెడ్డి ,ప్రతాప కృష్ణ,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ గల్ఫ్ ఏజంట్ అరెస్టు



సిరిసిల్ల టౌన్, జులై 24 (మనం న్యూస్)ఃయువకులను మలేషియాకు పంపిస్తానని నమ్మబలికి మోసం చేసిన ఘటనలో రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి చెందిన ఇరిగె నాగరాజు అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం.. గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన ఇరిగె నాగరాజు అనే నకిలీ గల్ఫ్ ఏజెంట్ మండలంలోని లక్ష్మీపూర్ తండాకు చెందిన ముగ్గురు యువకులను, బరిగెల గూడెంకు చెందిన ముగ్గురు యువకులను మలేషియా పంపిస్తానని వారి వద్ద నుండి మూడు లక్షల అరవై వేల రూపాయలు వసూలు చేశాడు. డబ్బులు తీసుకుని చాలా రోజులు గడిచినా తమను పంపకపోవడంతో సదరు యువకులు నిలదీయగా, నకిలీ వీసాలు అందించి మోసానికి పాల్పడ్డాడు. ఈ విషయమై యువకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్టు తెలిపారు.

# పైలెట్ శిక్షణ కోసం యువతికి బిజెపి నాయకుల చేయూత



కరీంనగర్, జులై 24 (మనం న్యూస్)ః పైలెట్ శిక్షణ తీసుకునేందుకు ఆర్థిక సమస్యలతో సతమతమవుతోన్న గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన వేల్పుల నవ్య అనే యువతికి బిజెపి రాష్ట దళితమోర్చా అధికార ప్రతినిధి జాడి బాలారెడ్డి తన వంతుగా ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. సోమవారం యువతి నివాసానికి వెళ్లిన ఆయన నగదును అందించి, రాబోవు రోజుల్లో నవ్య శిక్షణ కోసం మరింత సహకారం అందించనునట్లు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీపతి చంద్రశేఖర్ శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్, శక్తి కేంద్ర ఇంచార్జి దాసరి ఆంజనేయులు, చొప్పదండి విస్తారక్ శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు కత్తి లక్ష్మణ్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కెటిఆర్ జన్మదినం సందర్భంగా... విద్యార్థులకు చెత్త బండిలోని పండ్ల పంపిణీ

### మండిపడుతున్న ప్రజలు



జమ్మికుంట, జులై 24 (మనం న్యూస్): రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ జన్మదినాన్ని బిఆర్ఎస్ నాయకులు పురపాలక శాఖ వాహనంలోనే నిర్వహించాలని భావించారో ఏమో.. పట్టణంలో చెత్త సేకరించే వాహనాన్నే మంత్రి జన్మదిన వేడుకలకు వినియోగించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం కెటిఆర్ పుట్టిన రోజు వేడుకలను నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. చెత్త సేకరించే వాహనంలో అరటి పండ్లను తరలించి విద్యార్థులకు పంపిణీ చేయడంపై ఇటు విద్యార్థులు, అటు వారి తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం చెత్తా చెదారాన్ని తరలించే వాహనంలో అరటి పండ్లను ఉంచి, విద్యార్థులకు అందించడమేంటని ప్రశ్నిస్తున్నారు. అసలే వర్షాకాలంలో వచ్చే అంటు వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అధికారులు నెత్తీ నోరు కొట్టుకుని మొత్తుకుంటుంటే.. అధికార పార్టీ నాయకులు చెత్తాచెదారం తరలించే వాహనంలో ఉంచి పండ్లను పంపిణీ చేయడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కెటిఆర్ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమానం చాటుకునే తీరు ఇదేనా..? అని ప్రశ్నిస్తున్నారు.

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



ఇల్లందకుంట, జులై 24 (మనం న్యూస్)ః విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి చెందిన ఘటన మండలంలోని పాతర్లపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు చల్లూరి రాములుకు చెందిన ఎద్దు మేతకు వెళ్లిన సందర్భంగా విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది. రోజువారీగా తన ఎద్దులను గడ్డిమేపేందుకు తీసుకువెళ్లగా ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ కోసం ఏర్పాటు చేసిన వైరు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు రైతు రాములు తెలిపారు. తన జీవనాధారమైన ఎద్దు చనిపోవడంతో ఆయన కన్నీరు మున్నీరుగా విలపించాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత



మెట్ పల్లి,జూలై 24(మనం న్యూస్): మల్లాపూర్ గ్రామ ఓభన్న వడ్డెర యువజన సంక్షేమ సంఘ భవనానికి ఎమ్మెల్యే నిధులనుండి 10 లక్షల రూపాయలు మంజూరు ఇవ్వాలని సోమవారం అల్లాపూర్ ఓబన్న వడ్డెర యువజన సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువతో సంఘసభ్యుల సన్మానం చేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే ఓభన్న వడ్డెర యువజన సంక్షేమ సంఘానికి 10 లక్షల రూపాయలు ఎమ్మెల్యే నిధుల నుండి మంజూరు చేస్తానని సభ్యులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘ అధ్యక్షులు గండికోట రాజేందర్, ఉపాధ్యక్షులు శ్రీను, అల్లిపు నరేష్ ,శివరాత్రి శివాజీ ,నవీన్, గంగ నరసయ్య, శ్రావణ్ ,మహేష్, లక్ష్మణ్ ,రాజయ్య, రాధా, నర్సమ్మ, శాలమ్మ, తదితరులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డుల పంపిణీ



జగిత్యాల జూలై 24 ,(మనం న్యూస్,): సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో 20 మంది ట్రాన్స్ జెండర్లకు కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లకు సమాజంలో గుర్తింపు కల్పించడానికి గుర్తింపు కార్డులను జారీ చేస్తున్నట్లు, ప్రభుత్వ నిబంధలకు అనుగుణంగా చట్ట ప్రకారం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో వారికి ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. వారికి ఓటు హక్కు కల్పించాలని ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు, జిల్లాలోని 18 ఏళ్ల నిండిన ట్రాన్స్ జెండర్లకు ఓటు హక్కు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికి 17 మంది ట్రాన్స్‌జెండర్ల పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసినట్లు కలెక్టర్ వివరించారు. స్వచ్ఛంధ సంస్థల సహకారంతో, అధికారుల పర్యవేక్షణలో ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్ల పేర్లను నమోదు చేయడం, ఫ్లాగింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, దివాకర, ఆర్డీఓలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు



తిమ్మాపూర్, జులై 24 (మనం న్యూస్)ః పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్‌లోని మానకొండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేష్, నాయకులు జక్కని రవీందర్, నాయిని వెంకటరెడ్డి, మేంగాని రమేష్ తో పాటు సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.

# ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు



రామకృష్ణాపూర్, జులై 24 (మనం న్యూస్): రామకృష్ణాపూర్ బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థినులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, నాయకులు, కో-సభ్యులు పాల్గొన్నారు.

ఆర్కే 1ఏ గని పై.. ఆర్కే 1ఏ గని పై కల్వకుంట్ల తారకరామారావు పుట్టినరోజు వేడుకలను టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ బండారి బిక్షపతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్, నెల్లి సదయ్య, సాయి తేజ, శనిగరం రమేష్, ఈరగోని సదయ్య, చెవుల శ్రీనివాస్, కొల్లే కొమురవెల్లి, కంటే శ్రీనివాస్, పార్ల సంపత్, ధైనేని రాజం, మందుగుల విజయ్, కళ్ళెపెల్లి సాగర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

**సివిల్ డిపార్ట్మెంట్ కార్యాలయంలో...**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఆర్కెపి సివిల్ డిపార్ట్మెంట్ కార్యాలయంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నీలం శ్రీనివాస్ గౌడ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## ఖనిలో ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు



గోదావరిఖని, జులై 24 (మనం న్యూస్): రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జన్మదిన వేడుకలను గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించారు. సోమవారం గోదావరిఖని లక్ష్మీ నగర్ లోని వీరాంజనేయ హమాలి సంఘం కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య ఆధ్వర్యంలో మిరియాల రాజిరెడ్డి, కందుల సంధ్యారాణి,కొంకటి లక్ష్మీనారాయణ, బయ్యపు మనోహర్ రెడ్డి పాల్గొని కార్మికుల మధ్య కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు... కేటీఆర్ ఐటీ రంగంలో భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టారని అన్నారు.యువతరాన్ని ఆదుకోవడం కోసం,నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం కోసం 24 గంటలు కష్టపడుతూ... దేశ విదేశాలు తిరుగి కొత్త పరిశ్రమలు తీసుకువచ్చారని పేర్కొన్నారు. యువత కోసం కొత్త తరహా పరిశ్రమలు, ఐటీ రంగాన్ని మెరుగుపరుస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్ము కుమారస్వామి, వడ్డేపల్లి మహేందర్, పున్నం కిషన్, తన్నూర్ శ్రీనివాస్, మల్లెత్తుల లక్ష్మణ్, బలిగే రమేష్, ముష్కే రవి, పులిగోరు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఈఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



రామగిరి,జూలై 24 మనం న్యూస్ : ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సిఫార్సుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన రామగిరి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ,మంథని శాసనసభ్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు చొరవతో రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన పందుల రామ్మూర్తి కి 25,500 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును నాగేపల్లి కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగేపల్లి గ్రామ మాజీ యూత్ అధ్యక్షులు వెగోళపు సంతోష్,మాజీ యూత్ ఉపఅధ్యక్షులు నాడెం శ్రీనివాస్,వార్డ్ సభ్యులు ఎల్లె రమేష్,కాంగ్రెస్ నాయకులు పందుల సోము,బండి రాకేష్,గుర్రాల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## పర్సనల్ విభాగము అధిపతిగా పదవి బాధ్యతలు స్వీకరణ



రామగిరి,జూలై 24 మనం న్యూస్ : ఆర్జీ-3,ఏపీఏ ఏరియా పర్సనల్ విభాగము అధిపతిగా సోమవారం ముప్పిడి రవీందర్‌రెడ్డి పదవి బాధ్యతలను స్వీకరించారు. జీఎం కార్యాలయము నందు జరిగిన కార్యక్రమములో ఆయన ప్రత్యేక పూజలను నిర్వహించి,పదవి బాధ్యతలను స్వీకరించారు. వారికి వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు పుష్పగుచ్ఛాన్నీ అందజేసి, శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. గతంలో శాఖ అధిపతిగా ఉన్న విలాస్ శ్రీనివాస్ పొద్దార్ బదిలీపై కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయమునకు వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఐఈడి,డిజిఎం కే.చంద్రశేఖర్,డివైపిఎం కే.మారుతి,సీనియర్ పర్సనల్ అధికారులు పి.రాజేశం,బి.మురళి,మతిన్ హుస్సేన్,ఆఫీస్ సూపరిండెంట్ టివి సురేష్‌బాబులతో పాటు ఇతర అధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు



జమ్మికుంట, జులై 24 (మనం న్యూస్): రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి, బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కె.తారకరామారావు జన్మదిన వేడుకలను కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మొక్కలు నాటి, భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, కేడీసీసీ వైస్ చైర్మన్ పింగిలి రమేష్, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు 22 వ వార్డు అధ్యక్షుడు మంద రాజేష్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుల్లి మొగిలి, మొలుగూరి మొగలయ్య, ఆరెపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో అన్నదానం**

కెటిఆర్ జన్మదినం సందర్భంగా జమ్మికుంట పట్టణ బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు చిన్నాల శ్రీకాంత్, దేవునూరి వినయ్ అధ్వర్యంలో స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు దముక వినిత్, రంజిత్, రమణ రక్షిత్, శ్యామ్, రాజేష్, అన్నపూర్ణ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కేశవపట్నం ఎస్ఐగా పాకాల లక్ష్మారెడ్డి బాధ్యతలు స్వీకరణ



శంకరపట్నం,జులై24 ( మనం న్యూస్): కేశవపట్నం ఎస్ ఐ గా పాకాల లక్ష్మారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కేశవపట్నం ఎస్సైగా బాధ్యతలు నిర్వహించిన మామిడాల సురేందర్ కరీంనగర్ త్రీ టౌన్ కు వెళ్లగా రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి ఎస్ ఐ బాధ్యతలు నిర్వహించిన లక్ష్మారెడ్డి బదిలీ పై కేశవపట్నం ఎస్ ఐ గా లక్ష్మారెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ పాకాల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ శంకరపట్నం మండల ప్రజలు ప్రజా ప్రతినిధులు కేశవపట్నం పోలీస్ సిబ్బందితో కలిసి అధికారుల సహకారంతో మండలంలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించి ఫ్రెండ్లీ పోలీస్ తో ముందుకు సాగుతానని తెలిపారు,

## ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన తిరుపతి



రామడుగు, జులై 24 (మనం న్యూస్): రామడుగు మండల నూతన ఎస్ఐగా తోట తిరుపతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్సైగా బాధ్యతు నిర్వహించిన అంజయ్యకు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి వచ్చి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తిరుపతికి పోలీసు సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ



మంథని,జూలై 24 మనం న్యూస్ : మంథని నియోజకవర్గంలోని మంథని,ముత్తారం,రామగిరి,కమాన్‌పూర్ మండలాలోని లబ్ధిదారులతో పాటు ఇతర మండలంలోని లబ్ధిదారులకు సోమ వారం మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శశిభూషణ్‌కాచే,ఆజీమ్‌ఖాన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సీ సెల్ గ్రామ కమిటీ ఎన్నిక నియామకం



మంథని,జూలై 24 మనం న్యూస్ : మంథని మండలంలోని విలోచవరం గ్రామంలో మంథని ఎమ్మెల్యే దుద్దిల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్ ఆధ్వర్యంలో సోమవారం నూతన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఎస్సి సెల్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా జాగేటి నరేష్,ఉపాధ్యక్షులుగా మంథని రాజశేఖర్,రాదండి కిరణ్ ,ప్రధాన కార్యదర్శిగా అక్కపాక మహేష్,కార్యదర్శిగా తోటపల్లి ప్రశాంత్,ప్రచార కార్యదర్శిగా కాశిపేట ప్రశాంత్,సహాయ కార్యదర్శిగా రామగళ్ళ రాకేష్,కోశాధికారి గా కొండ శ్రీధర్‌లను నూతనంగా నియమించారు. ఈ కార్యక్రమంలో మంథని ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంథని రాజేశం,కొరవీణ రవి,రోడ్డ రాజేశ్వరరావు, కుందుర్తి భాస్కర్,సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్‌ను కలిసిన టీడబ్ల్యూ జెఎఫ్ నాయకులు



పెద్దపల్లి,జూలై 24 (మనం ప్రతినిధి) : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులు నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ముజిమ్మిల్ ఖాన్‌ని కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం మార్యదపూర్వంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్‌కుమార్,ప్రధాన కార్యదర్శి సుంక మహేష్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఫణి సుదర్శన్, ఉపాధ్యక్షుడు బోయిని వినోద్,మహమ్మద్ ముఖేద్,దాసోహం గోపికృష్ణ,చొప్పరి సుమన్,సీనియర్ జర్నలిస్ట్ టీ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

**- నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి**

**- పంట నష్టంపై సర్వే నిర్వహించాలి ... మంథని రైతులు**



మంథని,జూలై 24 మనం న్యూస్ : మంథని నియోజకవర్గంలోని చాలా గ్రామాలలో కాళేశ్వరం ప్రాజెక్టు,అన్నారం బ్యారేజి బ్యాక్ వాటర్ ద్వారా ముంపునకు గురైన రైతుల భూములను సర్వే చేయించి తగు పరిశీలనలు చేసి ప్రభుత్వం ద్వారా ఎకరానికి 15 లక్షలు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని సోమవారం రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.కాళేశ్వరం,అన్నారం ప్రాజెక్టులు నిర్మా ణం అయినప్పటి నుండి ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వలన మంథని మండలంలో చాలా గ్రామాలైన ఆరెంద,మల్లారం,ఖాన్సాయిపేట,అమ్మగారి పల్లె,ఖానాపూర్ తో పాటు ఇతర గ్రామాలలోని రైతులు దాదాపుగా 650 ఎకరాల పంట పొలాలు ముంపుకు గురవుతున్నాయని,ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వలన ఇప్పటికే రైతులు 6 పంటలను కోల్పోయినప్పటికి ప్రభుత్వం రైతులకు ఎలాంటి నష్టపరిహారం అందజేయలేదని తెలిపారు. వాటర్‌తో చాలా వ్యవసాయ భూములు మునిగిపోయాయని,ప్రాజెక్ట్ ఇరిగేషన్ శాఖ సర్వే విభాగము వారు కలిసి కొలతలు చేసి హద్దులు ఖాయం చేశారని అన్నారు. ప్రభుత్వం గతంలో చెల్లించిన విధంగా ప్రస్తుతం బ్యారేజి ముంపునకు గురవుతున్న సన్నకారు. చిన్నకారు రైతులకు ఎకరానికి 10.50 రూ.లక్షల కాకుండా ప్రస్తుత కాలమాన పరిస్థితులు బట్టి ఎకరానికి 15 లక్షల రూపాయలు రైతులకు నష్టపరిహారం ఇచ్చి వారి భూములకు తగిన న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సెగ్గం రాజేష్,మల్లారం సర్పంచ్ మనం సత్యనారాయణ,సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్,మాజీ ఎంపీటీసీ సభ్యులు కుడుదుల వెంకన్న,ఊట్ల అనిల్‌రెడ్డి,మనం రాజేందర్,కొమ్మిడి నరేష్;తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలియజేసిన బిజెపి నాయకులు ఏగోలపు సదయ్యాగౌడ్



ఎలిగేడు,జూలై 24 మనం న్యూస్ : ఎలిగేడు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గత 19 రోజుల నుండి గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మెకకు మద్దతుగా సమ్మె శిబిరాన్ని సందర్శించిన బిజెపి నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ మద్దతు తెలిపారు. అనంతరం కార్మికులతో సహా పంక్తి భోజనం చేశారు. బిజెపి నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె న్యాయమైందని తమ హక్కులను నెరవేర్చాలని,జీవో నెంబర్ 51 ని సవరించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని,గ్రామ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి.కనీస వేతనం 19500 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గ్రామపంచాయతీ వ్యవస్థ నిర్వీర్యంగా ఉన్న గ్రామపంచాయతీ పాలన పూర్తి కేంద్ర ప్రభుత్వం నిధులతోనే నడుస్తుంది మరియు గ్రామపంచాయతీ కార్మికులకు ఇస్తున్న వేతనం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 15వ వార్షిక సంవత్సర నిధులు నుండి ఇస్తున్నారని గుర్తుచేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు తిట్ల శ్రీనివాస్,ఇరుగురాళ్ళ లచ్చయ్య,కవ్వంపల్లి దేవయ్య, అశంపల్లి దేవయ్య, కవ్వంపల్లి నారాయణ,పంగ భాస్కర్,రాయపాక లక్ష్మణ,పెద్ద ఎత్తున గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. బిజెపి నాయకులు మామిడాల రమేష్,వెంకటరమణరావు,బత్తిని శ్రీనివాస్‌గౌడ్,బోగే కిరణ్,విరగోని కిరణ్‌గౌడ్,చిట్టవేని రాజుకుమార్,చలేందుల రమేష్,బోయిని కృష్ణకాంత్,ఇల్లందుల పర్శరాములుగౌడ్,మహేష్‌చారి,బుర్ర రాజేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు కుట్టు మిషన్ శిక్షణలో నైపుణ్యాన్ని పొందాలి

**- ఆసరా ఫౌండేషన్ అధ్యక్షుడు డా.పెంట రాజేష్**

**- ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు**



సుల్తానాబాద్,జూలై 24 మనం న్యూస్ : గ్రామీణ ప్రాంత మహిళలు స్వయం ఉపాధి పొందాలని ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు డా.పెండ రాజేష్ అన్నారు. బిఆర్‌ఎస్ వ ర్కింగ్ ప్రెసిడెంట్,ఐటీ మంతిర కల్వకుంట్ల తారకరామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు హాజరైన ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పెంట రాజేష్ మంత్రి కేటీఆర్ జన్మదిన కేక్ ను కట్ స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నారాయణపూర్ గ్రామమహిళల కొరకు ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ లను అందజేసి,ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని డా.పెంట రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పెంట రాజేష్ మాట్లాడుతూ స్వయం ఉపాధి ద్వారా మహిళలు నైపుణ్యాన్ని సాధించి ఆయా రంగాల్లో నిలదొక్కుకోవాలన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు దృవపత్రాలను అందజేసి వారికి కుట్టు మిషన్‌లను అందించేందుకు తాము కృషి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో అత్యున్నథమైన స్థానంలో నిలిపిన నాయకుడు కల్వకుంట్ల తారక రామారావు అని కొనియాడారు. ఆయన ఆదేశాల మేరకు ఎలాంటి ఆర్భాటాలు లేకుండా పలుసేవా కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అనంతరం పలువురు మహిళలు పెంట రాజేష్‌కు శాలువ కప్పి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లేపల్లి నంబయ్య, నారాయణ, శంకర్, సతీష్, రాజమల్లు, భిక్షపతి,వడ్లూరి రాజమల్లు, భాగ్య,శారధ, అంజలి,స్రవంతి, మౌనిక,సాత్విక, రజిత,స్రవంతి, లక్ష్మి,వనిత ,పూజ,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ యూత్ క్లబ్ అధ్యక్షులుగా అనిల్ ఏకగ్రీవ ఎన్నిక



సుల్తానాబాద్,జూలై 24 మనం న్యూస్ : సుల్తానాబాద్ మండలం తొగర్రాయి గ్రామ ఆదర్శ యూత్‌క్లబ్ అధ్యక్షునిగా కర్రె అనిల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మాజీ అధ్యక్షులు పిట్టల రమేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యక్షుడిగా మేకల అఖిల్ మరి ఇతర ఒక కార్యవర్గాన్ని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మాజీ అధ్యక్షుడు రమేష్ తెలిపారు.

# రైతు పక్షపాతి బిఆర్ఎస్ ప్రభుత్వం

సుల్తానాబాద్,జూలై 24 మనం న్యూస్ : సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి రైతు వేదికలో గర్రెపల్లి, బొంతకుంటపల్లి, నర్సయ్యపల్లి, భూపతిపూర్, ఐతరాజ్‌పల్లి, దుబ్బపల్లి,సాంబయ్యపల్లి,నారాయణరావుపల్లి,గొల్లపల్లి,గ్రామాల రైతులతో కలిసి రైతు వేదికలో రైతన్న సమావేశానికి ఎమ్మెల్యే దాసరి మనోహ ర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రైతులతో తీర్మానం చేయించారు. అనం తరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లలో అధికారంలో ఉన్నప్పుడు చేయలేని అభివృద్ధి సీఎం కేసీఆర్ ఒక తొమ్మిది ఏళ్లలో చేసి చూపించారని అన్నారు. తెలంగాణ కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కష్టపడి తెలంగాణ తీసుకొచ్చిన తరవాత మొదటగా రైతులు కరెంట్ లేక,నీళ్ళు లేక కష్టపడుతు న్నారు అని ఆలోచించి దేశంలో ఎక్కడలేని విధంగా 24 గంటల కరెంట్, సాగునీరు ఇస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మనకు నీరు,కరెంట్,విత్తనాలు దొరికేవి కావు అన్నారు. ఇప్పుడు ఎంత సులువుగా దొరుకుతున్నాయి రైతులు ఆలోచించాలని అన్నారు. అందుకే కాంగ్రెస్ వాల్లను గ్రామాల్లో కి వస్తే ఏమి చేశారని నిలదీస్ తరిమి కొట్టాలని కోరారు. మూడు పంటల బిఆర్ఎస్ కావాలా మూడు గంటల కాం గ్రెస్ కావాలా తెలంగాణ రైతాంగం తేల్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఐటీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని టిఆర్ఎస్ నాయకుల్లో సమక్షంలో దాసరి మనోహర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమితి కో ఆర్డినేటర్ కాసర్ల అనంతరెడ్డి,ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు,రైతు సమితి మండల కో ఆర్డినేటర్ బోయిని రాజమల్లయ్య,ఏఎంసి చైర్మెన్ బుర్ర మౌనిక శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్‌రావు,కేడీసీసీబీ డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్,పాక్స్ చైర్మెన్ లు జూపల్లి సందీప్ రావు,మోహన్‌రావు,కన్వీనర్ లు శ్రీనివాస్ రెడ్డి,దీకొండ



భూమేష్,రవి,సర్పంచ్‌లు సుజాత రమేష్,అనిత తిరుపతి,లావణ్య వెంకటేష్ ,వెంకన్న,బాపురెడ్డి,రమేష్,లక్ష్మి అంజయ్య,ఎంపీటీసీ లు విజయ రమణారెడ్డి, గట్టు శ్రీనివాస్,మాజీ సర్పంచులు పడాల అజయ్,రాజ్‌కుమార్,ఆసరి రాజయ్య, పాక్స్ వైస్ చైర్మెన్ దీకొండ శ్రీనివాస్,ఉపసర్పంచ్‌లు,గ్రామశాఖ అధ్యక్షులు తిరుపతి,తిరుమల్‌రావు,ఆసరి రమేష్,శ్రీనివాస్,కరుణాకర్‌రెడ్డి,ప్రశాంత్,ఏఎంసి డైరెక్టర్‌లు ఆంజనేయులు,రజిని,రైతు సమితి గ్రామ కో ఆర్డినేటర్‌లు శ్రీనివాస్, లక్ష్మణ్‌రావు,పాక్స్ డైరెక్టర్‌లు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పారదర్శకంగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు ప్రవేశాలకు సీట్ల కేటాయింపు పూర్తి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక



పెద్దపల్లి,జూలై 24(మనం ప్రతినిధి) : జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు ప్రవేశాలకు సీట్ల కేటాయింపు లాటరీ పద్ధతిన పారదర్శకంగా పూర్తిచేశామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు ప్రవేశాలకు సీట్ల కేటాయింపు ప్రక్రియను సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో దరఖాస్తుదారుల సమక్షంలో లాటరీ పద్ధతిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఎంపిక చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సి హెచ్ ప్రియాంక మాట్లాడుత 2023 -24 సంవత్సరానికి పెద్దపల్లి జిల్లాలో గల బెస్ట్ అవైలబుల్ స్కూల్స్(రెసిడెన్షియల్ అండ్ నాన్ రెసిడెన్షియల్) కింద పాఠశాలల్లో ఒకటవ తరగతి (నాన్ రెసిడెన్షియల్) లో (70) సీట్లు,5వ తరగతి(రెసిడెన్షియల్)లో (73) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానించి, దరఖాస్తుదారుల సమక్షంలో లాటరీ పద్ధతిన పారదర్శకంగా సీట్ల కేటాయింపు చేసినట్లు అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాక అధికారి నాగలేశ్వర్,జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి,టిఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ జిల్లా సమన్వయాధికారి ఎం.మంజుల,ఎస్ సి ఎస్ టి విజిలెన్స్ మాని టరింగ్ కమిటీ సభ్యులు సాయి రామ్ నాయక్,సూర వెంకటేశం ,ఎస్ సి సంఘ ప్రతినిధి కొంకటి లింగమూర్తి,ఏ ఎస్ డబ్ల్యూ ఓ విజయపాల్‌రెడ్డి,సూపరింటెండెంట్,కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు



కోరుట్ల, జులై 24 (మనం న్యూస్): మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుక లను కోరుట్ల పట్టణ బిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్ల ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు అన్నం అనిల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా యువతకు ఉద్యోగాలు కల్పించడంలో కీలకపాత్ర పోషిస్తున్న మంత్రి కెటిఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని రానున్న కాలంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి కీలక బాధ్యతలు చేపట్టి యువతకు మరిన్ని ఉద్యోగాలు కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పాడి చొరవతో...

## హుజురాబాద్ ఎంపిపిపై వీగిన అవిశ్వాసం



హుజురాబాద్ రూరల్, జులై 24 (మనం న్యూస్): నిన్న మొన్నటి వరకు హుజురాబాద్‌లో హాట్ టాపిక్ గా మారిన ఎంపిపి అవిశ్వాస తీర్మాణం ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చింది. సోమవారం సాయంత్రం హుజురాబాద్ ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ సమక్షంలో పదిమంది ఎంపిటిసి సభ్యులు పెట్టిన అవిశ్వాసాన్ని వెనక్కి తీసుకున్నారు. హుజురాబాద్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి స్వయంగా చొరవ తీసుకొని పార్టీలో ఎలాంటి చీలికలు ఉండకూడదని ఉద్దేశంతో అవిశ్వాసం పెట్టిన సభ్యులతో మాట్లాడి అవిశ్వాసాన్ని వెనక్కి తీసుకునేలా కృషి చేశారు. అవిశ్వాసం పెట్టడం వల్ల హుజురాబాద్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీకి ఎంతోకొంత నష్టం జరుగుతుందని, దాన్ని దృష్టిలో ఉంచుకొని కౌశిక్ రెడ్డి ఎట్టి పరిస్థితిలో పార్టీలో చిన్న లుకలుకలు కూడా ఉండకూడదని ఉద్దేశంతో ఎంపిపి ఇరుమళ్ళ రాణి తో పాటు పదిమంది సభ్యులను సమన్వయ పరచడంలో సక్సెస్ అయ్యారు. భవిష్యత్తులో ఎంపిటిసి సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూసుకుంటానని హామీ ఇచ్చి అవిశ్వాసాన్ని విరమింప చేశారు. ఈ సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చిన్న చిన్న గొడవలు జరగడం సహజమని, కూర్చుని చర్చించుకుంటే సమస్యలు సమసిపోతాయన్నారు. పార్టీలోని ప్రతి ఒక్కరు పార్టీ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఇకపై ప్రతి కార్యకర్త, నాయకుడు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో హుజురాబాద్ అసెంబ్లీ సీటు గెలిచి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు బహుమతిగా అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగపూర్ ఎంపిటిసి సభ్యులు గుడిపాటి సరిత జైపాల్ రెడ్డి, వైద్యుల శిరీష, అనిత వెంకట్, కాసం రఘుపతి పద్మ, రాధమ్మ , లలిత జయరాజ్, నాగరాజు, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కల్వకుంట్ల చేతుల మీదుగా..

## కుల సంఘాలకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ



కోరుట్ల, జులై 24 (మనం న్యూస్): మండలంలోని పలు గ్రామాల కుల సంఘాల అభివృద్ధికి మంజూరైన ప్రొసీడింగ్ పత్రాలను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూసుఫ్ నగర్ గ్రామానికి చెంది న గౌడ సంఘానికి మూడు లక్షలు, మహిళా సంఘానికి రెండు లక్షలు, దొమ్మరి సంఘానికి రెండు లక్షల యాభై వేలు, ఐలాపూర్ గ్రామానికి చెందిన మాల సంఘానికి రెండు లక్షలు, మేర సంఘానికి నాలుగు లక్షలు, రేణుక ఎల్లమ్మ షెడ్డు కి రెండు లక్షల యాభై వేలు, గంగపుత్ర సంఘానికి మూడు లక్షలు, అంబేద్కర్ యువజన సంఘానికి మూడు లక్షలు, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ కి రెండు లక్షలు, గ్రామ మహిళ ఐక్య సంఘానికి రెండు లక్షల రూపాయల విలువ చేసే ప్రొసీడింగ్ పత్రాలను అందించారు. అదే విధంగా సర్పరాజుపల్లి గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘానికి రెండు లక్షల యాభై వేలు, యాదవ సంఘానికి రెండు లక్షల యాభై వేలు, డ్రైనేజీ కొరకు రెండు లక్షల యాభై వేలు. కల్లూరు గ్రామానికి చెందిన కబరస్థాన్ కాంపౌండ్ వాల్ కి రెండు లక్షల యాభై వేలు, మాదిగ సంఘానికి రెండు లక్షల యాభై వేలు, మహిళా సంఘానికి రెండు లక్షల యాభై వేలు, పద్మశాలి సంఘానికి రెండు లక్షలు. ధర్మారం గ్రామంలో సీసీ రోడ్ కొరకు మూడు లక్షలు రూపాయలు కేటాయించారు. తిమ్మయ్యపల్లి గ్రామానికి చెందిన సిసి డ్రైన్ కొరకు మూడు లక్షలు మొత్తం నలపై తొమ్మిది లక్షల రూపాయల విలువ గల ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎంపీపీ తోట నారాయణ , కోరుట్ల మండల బి.ఆర్.ఎస్ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో..

## ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు



మల్లాపూర్, జులై 24 ( మనం న్యూస్ ): బిఆర్ఎస్ పార్టీ మండల యువజన విభాగం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు మ్యాకల సతీష్, విజయ్, ఉదయ్, భూమేష్, చందు, శ్రావణ్, మధు,చిరు, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మోసం చేసిన బిఆర్ఎస్‌ను సమాధి చేయాలి

## మాజీ ఎంపి రాథోడ్ రమేష్

మంచిర్యాల, జులై 23 (మనం న్యూస్)ః 2014 , 2018 ఎన్నికల సందర్భంగా నిరుపేదలకు డబుల్ బెడ్ రూంలు అందిస్తామని మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో సమాధి కట్టాలని బిజెపి నాయకులు మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ పిలుపునిచ్చారు. డబల్ బెడ్ రూమ్ ల సాధన కోసం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా భారీ సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా రాథోడ్ రమేష్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఓట్ల కోసం జిమ్మిక్కులు చేస్తూ బి ఆర్ ఎస్ ప్రభుత్వం మోసగించడం అలవాటైందని, ఎమ్మెల్యేలు దివాకర్ రావు, బాల్క సుమన్, దుర్గం చిన్నయ్యలు డబుల్ బెడ్ రూమ్ పేరు చెప్పగానే ముఖం చాటేస్తున్నారని విమర్శించారు. దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలను వంచించి మోసం చేయడంలో బిఆర్ఎస్ పార్టీకి ఎవరు సాటిరారని పేర్కొన్నారు. వందలాదిమంది డబుల్ బెడ్ రూమ్ లకు అర్హులైన పేదలు దరఖాస్తులు చేసుకుని ఏళ్ల తరబడి వేచి చూస్తున్నారని అన్నారు. బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వేరబెల్లి మాట్లాడుతూ గత 9 ఏళ్లగా తెలంగాణ ప్రజల సెంటిమెంటును వాడుకుంటూ మోసం చేస్తుంది బిఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో డబల్ బెడ్రూం కు భూమి పూజ చేసి పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వం వాటిని ఇప్పటి వరకు పూర్తి చెయ్యలేదన్నారు. ఈ మోసాన్ని ఎండగట్టేందుకు నడుంబిగించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని అక్కడికే వెళ్లకుండా పాశవికంగా కేంద్ర మంత్రి అని చూడకుండా నిర్బంధించారని అన్నారు. నరేంద్ర మోడీ పేదలకు గృహ నిర్మాణం కోసం ప్రధాన్ మంత్రి అవాస్ యోజన పథకం కింద దేశం లోని ప్రతి పేద వానికి సొంతిల్లు



ఉండాలన్న లక్ష్యం తో బీజేపీ పాలిత రాష్ట్రమైన, ఇతరా రాజకీయ పార్టీల పాలన లో ఉన్న అందరికి అందేలా కృషి చేస్తున్నారని అన్నారు. కేంద్రం ఇస్తున్న నిధులను తెలంగాణ ప్రభుత్వం పక్కదారి పట్టిస్తున్నారని పేర్కొన్నారు. మళ్ళీ ఎన్నికలు వస్తున్నాయి మోసపోకండి జాగ్రత్త వహించాలని తెలిపారు. మూడు నెలల్లో రాబోయే ఎన్నికల్లో గతంలో లాగే మళ్ళీ మోసం చెయ్యడానికి, పేదలకు అన్యాయం చెయ్యడానికి స్థానిక ఎమ్మెల్యేలు వస్తే డబుల్ బెడ్రూం ల కోసం నిలదీయండి అని అన్నారు. 2014 కంటే ముందు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసింది మేమే అని అబద్ధం చెప్పి అధికారంలోకి వచ్చిన నాటి టిఆర్ఎస్ నేటి టిఆర్ఎస్ పార్టీ పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు కట్టిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను మోసం చేశారని విమర్శించారు. పేదలకు డబుల్ బెడ్ రూములు ఇవ్వకుండా వారికి ఆశ చూపిస్తూ మభ్యపెడుతూనే ఉన్నారు కానీ స్థానిక ఎమ్మెల్యే లు మాత్రం అటు హైదరాబాదులో అలాగే నియోజకవర్గ కేంద్రాల్లో పెద్దపెద్ద బంగ్లాలు కట్టుకుని గృహప్రవేశాలు చేశారని. అయిన కానీ పేదలకు కనీసం నిలువ నీడను కూడా ఇవ్వలేదని ధ్వజమెత్తారు టిఆర్ఎస్ పాలనలో ఆ నాయకుల కుటుంబాలు బాగుపడ్డాయి తప్పితే సామాన్యులకు ఒరిగిందేమీ లేదని అన్నారు. చీటికిమాటికి కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ ధర్నాకు దిగే టిఆర్ఎస్ నాయకులు పేదల ఇండ్ల కోసం ఎందుకు నిరసనలు ధర్నాలు దీక్షలు చేస్తలేరని ప్రశ్నించారు. వచ్చే మూడు నెలల్లో శాసనసభ ఎన్నికలు రాబోతున్నాయి ఈ నిరంకుశ ప్రభుత్వం కూలిపోయి భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాబోతుందని అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందిస్తామని బిజెపి జిల్లా అధ్యక్షులు వీరబెల్లి రఘునాథ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదల కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద లక్షల కోట్ల రూపాయలను విడుదల చేస్తుందని. ఈ పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలు మంజూరు చేశారనీ కానీ ఆ డబ్బులను తనకు కమిషన్లు వచ్చే పథకాలకు స్కీం లకు కాంట్రాక్టర్లకు మళ్ళింపుకున్నారని ఆరోపించారు. అనంతరం కలెక్టర్ ఏఓకి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల దరఖాస్తులను అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అందుగుల శ్రీనివాస్. బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ కొయ్యాల ఎమాజీ. బిజెపి పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మహిళా నాయకురాలు బిజెపి నాయకులు.పదాధికారులు కార్యకర్తలు భారతీయ జనతా పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## హరీష్ రావువి మతిభ్రమించిన వ్యాఖ్యలు

### సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి



కరీంనగర్ కలెక్టరేట్, జులై 24 (మనం న్యూస్)ః కమ్యూనిస్టులకు కార్యకర్తలు లేరని, సిపిఐ, సిపిఎంల మాయలో పడొద్దని హరీష్ రావు మతిభ్రమించి మాట్లాడుతున్నారని, అలాంటి అహంకార పూరిత వ్యాఖ్యలు చేసే ముందు ఒక్కసారి వెనక్కు తిరిగి ఆలోచించుకోవాలని సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఒక ప్రకటనలో హితవు పలికారు. మునుగోడులో కమ్యూనిస్టులు లేకుండా బి ఆర్ ఎస్ విజయం ఊహించలేమని ముఖ్యమంత్రి కెసిఆర్‌తో పాటు మంత్రులు చేసిన వ్యాఖ్యలు గుర్తు చేసుకోవాలని పేర్కొన్నారు. సిపిఐ, సిపిఎం కార్యకర్తల బలమెంతో హరీష్ రావుకు రానున్న రోజుల్లో అర్థమవుతుందని తెలిపారు.బిఆర్ఎస్ నాయకుల్లాగా అధికారం కోసం వెంపర్లాడేవి సిపిఐ, సిపిఎంలు కాదని, నిరంతరం కార్మిక,కర్షక, ప్రజా సమస్యలపై,వారి హక్కుల సాధన కోసం ఎప్పటికప్పుడు స్పందించి పోరాటాలు నిర్వహించి వారికి అండగా నిలిచే పార్టీలని పేర్కొన్నారు. బిఆర్ఎస్ లాగా కార్యకర్తలను, నాయకులను పదవులు, డబ్బుల ఆశ చూపి కొనుగోలు చేసే పార్టీలు తమవి కావని, ఓట్ల కోసం, సీట్ల కోసం, అధికారం కోసం వెంపర్లాడే సంస్కృతిలో కొనసాగుతోన్న వారికి తమను విమర్శించే నైతికత కూడా లేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో టి.ఆర్.ఎస్ పార్టీకి కార్యకర్తలు ఎంత మంది ఉన్నారో అందరికి తెలుసని పేర్కొన్నారు. అంగన్ వాడీ, ఆశా కార్యకర్తలే కాదు దేశంలో అనేక రంగాల్లో పనిచేసే కార్మికులు కమ్యూనిస్టు పార్టీల వైపు ఉంటారని, హరీష్‌రావు చరిత్ర తెలుసుకుని వ్యాఖ్యలు చేయాలని సూచించారు.

## కొత్తపల్లిలో ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు



కొత్తపల్లి, జులై 24 (మనం న్యూస్)ః మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు 47వ జన్మదిన వేడుకలను మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు ఆధ్వర్యంలో పట్టణంలోని సంఘం చౌరస్తా వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి, బాణాసంచా పేల్చారు. అనంతరం గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా మహిళా నాయకురాలు రుద్ర రాధ ఆధ్వర్యంలో యుపిఎస్ స్కూల్లో పిల్లలకు రాగి జావా తాగడానికి స్టీల్ గ్లాసులను, బిస్కట్లను పంపిణీ చేసి, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వాసాల రమేష్, మానుపాటి వేణుగోపాల్, చింతల సత్యనారాయణ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఫక్రుద్దీన్, శెట్టిపల్లి ప్రభాకర్, బిఆర్ఎస్ నాయకులు జమీల్, గున్నాల రమేష్, ఎస్ కే బాబా, స్వర్గం నరసయ్య, వేముల శేఖర్, కట్ల సుధాకర్, ఎస్.కె మునవర్ ఖాన్, దూష మునీందర్, సుంకే సత్యనారాయణ, కలకొండ వెంకటరెడ్డి, గుంటి రాజమల్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టెక్స్‌టైల్ పార్క్ లో ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు



రాజన్న సిరిసిల్ల, జులై 25, (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల టెక్స్ టైల్ పార్క్ లో మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టెక్స్ టైల్ అధ్యక్షులు అన్నల్దాస్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లను పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ఆంకారపు కిరణ్, దుబాల మొండయ్య, ఏళ్ళే లక్ష్మి నారాయణ,బొద్దుల వేణు ప్రసాద్, అడెపు సూర్య, అడెపు శోబన్, గాజుల శరత్ , యూనిట్ యజమానులు కళ్యాడపు సుభాష్,గాజుల రాజేశం, బొడ్డుల సుదర్శన్, గడదాస్ క్రిష్ణలు పాల్గొన్నారు.



## పాఠశాల అద్భుతం

### సిఎం ప్రధాన సలహాదారు సోమేశ్ కుమార్

రాజన్న సిరిసిల్ల, జులై 25 (మనం న్యూస్): గీతా నగర్ ప్రభుత్వ పాఠశాల అద్భుతంగా ఉందని ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు సోమేశ్ కుమార్ కితాబునిచ్చారు.సోమవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిన ప్రధాన సలహాదారు సోమేశ్ కుమార్ దంపతులు అనంతరం సిరిసిల్ల పట్టణంలోని గీతా నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల పూర్వ స్థితి, మంత్రి కే తారక రామారావు ప్రత్యేక చొరవతో మారిన రూపు రేఖలు, సౌకర్యాలు, పెరిగిన విద్యార్థుల సంఖ్య గురించి కలెక్టర్ సోమేశ్ కుమార్ కు తెలిపారు. పాఠశాల ప్లే గ్రౌండ్, డైనింగ్ హాల్, క్లాస్ రూం లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. అభ్యసన సామర్థ్యాలు పరిశీలించారు. ఇంకా ఏమైనా సదుపాయాలు కావాలా అంటూ ప్రశ్నించారు. అన్ని సదుపాయాలు ఉన్నాయని విద్యార్థులు ప్రధాన సలహాదారుకు తెలిపారు. పాఠశాల పునరుద్ధరణకు ముందు 570 మంది విద్యార్థులు ఉండగా ప్రస్తుతం 980 మంది విద్యార్థులు చదువుతున్నారని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పి అఖిల్ మహజన్ ,జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ పాల్గొన్నారు.

**అపెరల్ పార్క్ ను సందర్శించిన సోమేశ్ కుమార్ :**

సిరిసిల్లలోని అపెరల్ పార్క్ ను సోమేశ్ కుమార్ సోమవారం సాయంత్రం సందర్శించారు. అపెరల్ పార్క్ ఏర్పాటు వెనుక ప్రభుత్వ ఉద్దేశ్యాలు, లక్ష్యాలను కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రధాన సలహాదారు సోమేశ్ కుమార్ కు వివరించారు.అనంతరం ఆయన పార్క్ లోని గోకుల్ దాస్ ఇండస్ట్రీ ని పరిశీలించారు. ఇండస్ట్రీ నిర్వాహకులు, అందులో పని చేస్తున్న మహిళా కార్మికులతో మాట్లాడారు. ఇండస్ట్రీతో స్థానికంగానే ఉపాధి లభిస్తుందనీ తద్వారా తమ కుటుంబాలకు అండగా ఉండగలుగుతున్నామని మహిళలు సోమేశ్ కుమార్ కు తెలిపారు. పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించేందుకు ప్లగ్ అండ్ ప్లే విధానంలో అన్ని మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దిన అపెరల్ పార్క్ తో స్థానికంగా నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనురాగ్ జయంతి,ఎస్పి అఖిల్ మహజన్ , ప్రాంతీయ ఉప సంచాలకులు అశోక్ లు పాల్గొన్నారు.